# మాయలేడి

## పిసుపాటి ఉమా మహేశ్వరమ్

అస్త్ర సంధానం జరిగింది.

దెబ్బ తగలాలేగానీ.... అణుబాంబుల్లాంటి అమర ప్రేమికుల్ని లక్షలకొద్దీ ఉత్పత్తి చేసే కంఎంత సేపు....

'వేద్దామా....'

'ఆగు.... అప్పుడేకాదు....'

'ఏం....'

'చూడు...'

ο ο ο

అప్పుడే ఆరో సెకన్ దాట్తోంది.

ప్రపంచంలోని పూలన్నీ గుచ్చెత్తి ( ) రోలర్‌లా కట్టి హృదయమించి లాగుతట్టుగా....

ఆతురతలో తడాయిగా ఎంతపొ( ) ఉంటాయి!

మనసుని మురిపించే మందహాసం చిరునా( ) ఎటు....?

చూపుల తూపులు కొండమీంచి దూకగ...

మినిష్టరొస్తున్నారు కాబోలు .... ప( ) పుడి....రవీంద్రభారతి నుంచీ అసెంబ్లీవ( ) ట్రాఫిక్ జామ్....

ఏరియల్ వ్యూ ఎంత అందంగా ఉం... లాఠీదెబ్బల కలితంగా....

నిజంగా నగరం నడిబొడ్డున నె( ) పహాడ్.... అలసిన మనసులకి విశ్రాంతి ( ) కత్తే.... అయ్యో.... పక్కన ఇంకో కొం... కాలా పహాడ్ ఉందికదూ....

డబుల్ డెక్కరా.... అగ్గిపెట్టెలమే... నవమన్మథుణ్ణి మోపొచ్చే బస్సుల సము( ) లెలాఉంటాయో....

"కమాన్.... లెటస్ హియా...."

అమృతాంజన్ డబ్బాలో విదేశీ మద్య( ) తలమాసిన జూలపాల పూర్ ఇండి( ) క్రీచర్స్....

ఖరీదైన ఇంగ్లీషు పత్రికల రంగుల ( ) టనల్లోంచి వెల్టి ఆధునికతకు అక్రమ స( ) నంలా ఊడిపడ్డ బొంతగుడ్డలు....

రాముల వారి కాలంలో జీన్సు ఉండేవా...

కొద్ది నెమ్మదిగా నుంచోమ్మా.... ( )రల దగ్గర ఫట్ ఫట్ మంటే ప్రమాదం....

వాచీమీద వజ్రం....

చూద్దాం ఎంత సేపుంటుందో ....

ఎబ్బె....చెయ్యి కదలకుండా ఇంపాసిబుల్ కానీ.... చిగురాకులా షేకవుతుంటే.... కదుల్తూ.... మెరుస్తూ.... మెరుస్తూ కదుల్తూ ....ఎంత బాగుంది....'

అమ్మ.... సరిగ్గా ముప్ఫైమూడున్నర సెకన్లు....

ఈ సూర్య మూవ్‌మెంట్ మీద గ్రీకులైతే ఆ కాలంలో ఏం లెక్కలు కట్టేవారో...

బిస్కెట్ బేబీ కళ్ళముందు ముద్దుగా పోగాడ్తూంటే.... అమ్మయ్య.... నోముల పంటకి డెఫినిషన్ ఇన్నాళ్టికి దొరికింది .... ఉట్టి నిఘంటువులకన్న.... పిక్టోరియల్ డిక్షనరీల వల్ల ఇదే లాభం

బాబోయ్.... బేరర్ ఇటే వొస్తున్నాడు.

ప్రపంచప్రేమికులారా అడ్డుపడండి...

మతిలేకపోతే సరీ.... మరే చెట్టెక్కిందో పుట్టకిందో కాకుండా.... ఈ 'కేఫెటేరియానే' దొరికిందా....

ఇచ్చట బిస్కత్తులూ .... కాఫీ ఐస్క్రీం డ్రింక్సూ అమ్మబడును.

కానీ.... ప్రేమ నమ్మబడదుగదా.,.

కొంపదీసి పర్వేషకోసం అడుగుతాడేమో.

వెకిలి నవ్వున వ్వ ఒంటిగా తినడం అలవాటు లేదంటే బావుంటుందా.... లేక నిజం చెప్పేసి ఐదు నిముషాలు ఆగమని చెప్తే బాగుంటుందా.

అసలిప్పుడే మీ మెయ్యబుద్ధి కావల్లేదే....

ఒయీ సర్వరేశ్వరా....డ్యూటీ పట్ల మరీ ఇంత సిన్సియారిటీ పనికిరాదు నాయనా....

యాభై య్యారు డిగ్రీల కోణంలో....

శ్రద్ధ తీసుకుంటే బానే ఉంటుంది....పైగా బొటానికల్ ఎట్రాక్షన్ గూడా ఉంటుంది.... సినిమా షూటింగుల్తో డబ్బులుగూడా చేసోక్కొవచ్చు....

కానీ చిత్తశుద్ధి బ్లాకులో గూడా దొరకదే, శ్రద్ధ తక్కువ....పబ్లిక్

సిధులేవు....మానేజ్‌మెంట్

పిధుల్లేవు.... హక్కులు మాత్రమే....స్టాఫ్.

పాలిటీ రాజకీయాల్లోంచే ప్రభుత్వం తొంగి చూసినప్పుడైనా ఇంత పెద్ద కొండకనబడదా

ప్రేమికుల కప్పుడు నందన వనంకాదా....

వెయిట్ ఎండ్ సీ....బాబోయి.... వెయిట్ అంటే మళ్ళీ వెయిటర్ ప్రత్యక్షమౌతాడేమో ప్లీజ్ బేర్ విత్ మీ....దెన్ యూవిల్ బీ కాల్డ్ రియల్ బేరర్....

గాలిలో కలిసిపోతూ కప్పుసాసర్ల జలతరంగిణులు.

అవునూ.. దుష్యంతుని రాకకై సంకేత స్థలమునందు ఎదురు చూచు శకుంతల మనంబున రేగు ఆలోచన లెట్టివి?

సెన్సార్ తర్వాత ఇటువంటి పాఠాలు విపులంగా చెప్పరు చెడిపోతారనీ... అందుకనీ... హు... ఎవడికివారే స్వయంగా చెడిపోవాలి... మోడువారిన చెట్ల క్రింద విశ్రమించిన వారు నిరాశా జీవులా..

చెట్లునాటే కార్యక్రమమేగానీ.... పెంచి పోషించే ప్రోగ్రామెక్కడ.... హిస్టోరియన్స్‌ది తప్పు.... అశోకుడు చెట్లు నాటించినట్టే చెప్పారుగానీ ఆ తర్వాత వైనం రికార్డు చెయ్యలేదు.,. దీనిమీద పరిశోధన చేస్తే...

ఘంటసాల భగవద్గీతకదూ...

కూతవేటు దూరంలో బిర్లా టెంపుల్ ఉండడం మంచిదైంది,.. లేకుంటే రక్తిలో కొట్టుకుపోయే వారికి భక్తిమార్గం గుర్తుంటుందా ....

ఇక్కడ ఊసులు... బాసలు... ఫైనల్‌గా అక్కడ సేసలు... రెంటినీ కలుపుతూ ఈ అడ్డ దారి...

. ప్రేమజీవులు పబ్లిగ్గా సమ్మేళనం కావటానికి చేతికందే దూరంలో రెండూ ప్రశస్తమైన స్థలాలే... పోతే ఎవరెట్నుంచి నరుక్కొస్తున్నారో తెలీట్లేదు...

హస్తకళలా, మజాకానా... ఈ గుజరాత్ ప్రింటెడ్ చీరెలు బాగుంటాయి... కానీ చీరె కట్టు నేర్పడానికెక్కడా ఇన్‌స్టిట్యూట్స్ లేకపోవడం శోచనీయం... ఇంగ్లీషువాడు గొన్లేసి మంచిపనిచేశాడు..,

సినిమా ఆపరేషన్ థియేటర్లో సస్పెన్సు గడియారపు పెండ్యులం గుండెని మెత్తగా కోస్తోంది.

సాయంసంధ్య వింత కాంతిలో బిర్లాటెంపుల్.


నల్లడబ్బుతో తెల్ల మందిరాలకి సూర్యుడే బంగారం రంగేస్తుంటే ఇక మన శ్శాంతి ఎక్కడ దొరుకుతుంది?

నాయనా నువ్వు నావంకరాకు... నాకేసి చూడకు... ఎక్కడ ఏ ఆఫీసరులో మదాంధత ప్రకోపించిందో... ఎక్కడ ఫైళ్లు ఎవర్ని సజీవ

## బరువు మోసే కలలు

పడగవిప్పి నిలుచున్న
పాము లైటు స్తంభం నీడలో
నిద్రపోతున్న నిరుపేద కలల్ని
తట్టి లేపుతున్నాను నేను-
ఎక్సరే ఫొటోలోని
తెల్ల చీకటి మేఘాల లోంచి
కురవనున్న కుంభవృష్టి మీదికి
దృష్టి సారిస్తున్నాను నేను—
పొలాల్లో తగలడుతోన్న
ముళ్ళకంపల మంటల చివర
రేపటి సూర్యోదయ కరవాలాల
పదును చూస్తున్నాను నేను—
ఎదుగుతోన్న ఎర్రగులాబీ మొక్కకి
ఎరువుగా వేయబడిన
కోడిగుడ్డు పెంకు ముక్కల్లో
ఈనాటి ఆలోచనని దర్శిస్తున్నాను నేను—
కిటకిట లాడుతోన్న సిటీ బస్సుని
ఓవర్ టేక్ చేసి దూసుకు వెళ్ళిన పోలీసు
వ్యాన్‌లో
తీహారు జైళ్ళ తిమిర తిమింగలాలు;
టేంక్ బండ్ ని కెరటాల కొమ్ముల్తో
కుమ్ముతోన్న
హుసేన్‌సాగర్ నీటిలో
బద్దలు కావడానికి సిద్ధంగా వున్న
విద్యుద్ఘాతాలు;
పరుగెడుతోన్న రైలే కాదు,
ప్రపంచంలో కదులుతోన్న ప్రతివస్తువూ
యుద్ధరంగం వైపే నడుస్తున్నట్టు ;
వీస్తోన్న ప్రతిగాలీ
నిప్పురాజేయడానికే ఊదుతున్నట్టు;
ఉప్పొంగే నదులూ, సముద్రాలూ
ఆకాశ హర్మ్యాలని ఆసాంతం
ముంచడానికే విరుచుకు పడుతున్నట్టు!
ఉలిపిరి కాగితం గాలిపటం సైతం
దారం తెంపుకుని ఎగిరి పోడానికే
ఘోరంగా పోరాడుతున్నట్టు!
పాల బుగ్గల ఎముకల సిమెంటుతో
వేస్తోన్న
ఆసియాడ్ స్టేడియం భవనాలనీ,
సిమెంటు కుంభకోణాల పునాదుల మీద
పుట్టిన
పుట్టగొడుగు వినోద విహారాలనీ
శివకాశి అగ్ని ప్రమాదాల
నిరంతర నిద్రా ముద్రిత నిరాసక్త,
నిర్దాక్షిణ్య
నిప్పరిపాలననీ మోయడానికి
అలవాటు పడిన కలలు —
ఓ, నా
నిరుపేద స్వప్నాల్లారా, నిద్రలేవండి!

దేవిప్రియ



మాధి చేశాయో... ఎక్కడ ఏబస్సు హఠా ౦గా పంక్చరైందో... ఏ బద్ధకానికి మతిమరుపు కైందో... నాకేం తెల్సు... మీ నౌబత్ హాడ్ మీదికి చిలకజోస్యుల్ని రానిస్తారా...

ఈ కొండరాళ్ళగ్గుడా పాలిష్ కొట్టికలర్స్ స్తే ఎలావుంటుందీ.... నగరాన్ని బ్యూటిఫై డానికి నన్నెవరూ చిట్కాలడగరేం....

కూల్ డ్రింక్ బాగుంటుందా.... ఉష్ణం ష్ణైనశీతలం - వేడివేడి కాఫీ బాగుంటుందా... వరిష్ట ప్రకారం పోతేబాగుంటుందీ.... ఈ పు చీటీ వెయ్యొచ్చేమో....

వాళ్ళెందుకూ అంతదగ్గిరగా కుచుంటారూ.. వత వివాళ్ళనేడిపించడానికా.... మరికాస్సే ంగితే మన ప్రతాపానికి జడుసుకోరుగదా....

హృదయం విప్పితే మనసులోని ఊహాలు ాటం తటవేశైట పడ్తాయా....లేక వాగ్దేవి రుణ అవసరమా.... ఆరేడు క్లాసులకి తప్ప ువంటి విషయాలకి ఒక్కడు గైడ్లు యడు.... ఒకవేళరాసినా అన్నిహక్కులూ కాశకులవైతే ప్రేమకులకేం మిగుల్తుంది

వోయ్.... ఒంటరి బాటసారీ.... నీదోవన వ్వుపోకుండా మరీ మూడొందల అరవై గ్రీలూ తిరిగి వాళ్ళకి దిష్టికొడ్తావేం... మెడ ణికిపోగల్దు. . . కావాలంటేనీ పార్టనర్ ని దుక్కో ..

బాసచేసి మరబావా మదన గోపాలా...

జీవితంలో కాదు....సినిమా పాటలు కథ నే సమయానుకూలంగా పలుకుతాయి...

కృష్ణా...అనేక శిరస్సులతోనూ...అనేక హు వులతోనూ...

అయింది..విశ్వరూప సందర్శనం..అర్జునుడు క్కఫెలో,..

నీరీతుణఅంటే మైనస్ కాలం-ఎన్ని మధుర ణాలు వేస్తూ....

ఆ కింద కనపడేది ఆకాశవాణి కదూ..... ి....ఆకాశవాణి కన్నా తనుపైన....అక్కడ న్‌లో బుల్లి బుల్లి జంటలు....ఇక్కడ కళ్ళ రుగా బుల్లి బుల్లి జంటలు....ఈ అతుక్కు యిన వారెంచేత బాగున్నారు చెప్మా....

దూరపు కొండలు నునుపన్న ప్రాత జవాబు ద్దు....

ఆరడుగుల మమతా వేశం ఎట్నించి ఆవరిం చొచ్చు?....రిట్జ్ మీదుగానా?....

ఒక గమ్యానికి రెండు మార్గాలుండడం కన్‌ఫ్యూజన్‌కి దారితీస్తుంది....

పడున్నర నిముషాలు...

ఐతే పఉపు పాట తప్పనిసరి...

"చెప్పకే నా వాచి
నీ కాల గమనం
నీ గమన వేగాన
ప్రాణాలు మతిగనే..."

ఇదే పాటకి పారడీ

ఇదే ఫలితానికి గారడీ.

ఈ పాటికి చూపుల తికమకలో పడిమకతికగా స్ట్రాల్లోంచి ప్రేమ జ్యూస్ జుర్రుకుంటూ...

అన్నట్టు ప్రేమ జ్యూస్ దొరుకుతుందావీడి దగ్గిర...లేక డబ్బులిచ్చి గూడా స్వయం పాకమూ...

తొలిచూపు.... తొలిప్రేమ.... తొలిరాత్రి.. తొలి కలయిక.... తొలిచూలు... ఇంకేమన్నా యబ్బా 'తొ●'మీద...

ఒకటి...రెండు... మూ... మొత్తం పధ్నాలుగు జంటలు... అసలు లెక్క ప్రకారం ఈ పాటికి పదిహేను ఉండాల్సిందికాదు...ఛీ... పాపం... ఇందులో అన్నా చెల్లెల్లుగూడా ఉన్నారేమో...

ఈ వాచీని ఇక్కన్నుణ్ణుంచి విసిరేస్తే ఏమవు తుందేమవుతుంది.., అవునూ.. ఏక కాలంలో కాలచక్రం ఆగినగినట్టూ, అతి వేగంగా తిరుగుతున్నట్టూ అనిపించడానికి కారణం చెయ్యి ది... ఓ ఐన్‌స్టీన్... ఎక్కడున్నావయ్యా మహానుభావా...

నేనే గనక ప్రపంచ ప్రేమికులకోవలో ఉన్నట్టయితే నా వెతుకులాడే వేడికళ్ళు ఈ బేరర్ని దూరముననే ఉంచుగాక... అరె... ఐనా వచ్చేస్తున్నాడే. నాకా., వన్ గ్లాస్‌అఫ్ ఐస్ కూల్ వాటర్... పోనీ వెధవది.. ఓపావు గంట రిలీఫ్... ఎంతైనా వీడుచాలాస్లో, వాచ్చీన యింత సేపటికి ఆజ్ఞ కనుక్కుంటే చెప్పిన ఎంతసేపటికి తెస్తాడో... టిప్పు ఎక్కువివ్వాలి...

అవునూ... ఇవేళ బిల్లు నే చెల్లిస్తే బాగుం టుందా... ఐనా రెండు పర్సు లేక మయితే డబ్బుల్లో తేడాలెలా తెలుస్తాయి..,

తర్వాత



కారులు... చీమల బారులు.. అన్నట్టు కారులంటే... కారులు తెరచే కాయే... వీరుడు రాడే యమ్మలారా...

ఫ్యూడల్ వ్యవస్థనీ... బెడ్ కా ... అల వాటు చేసిన ఇంగ్లీషువాడు పంక వాలిటీని ఎందుకు ఎత్తుకపొయ్యాడూ...

ఒక ప్రతినిధివర్గాన్ని పంపిస్తే...

నీళ్లు మరీ చల్లగా ఉన్నాయే.. నేనింత వేడిగా ఉన్నట్టు వీడికెలాతెల్సూ...

పాపా పాపా...పడిపోతావమ్మా నువ్వేమై పోతున్నావో గూడా పట్టించుకో నీ జన్మ దాతల కళ్ళలోది అమరప్రేమ... ఆరని కోరికా... వీటిమధ్య సామాన్య కథాంకం... హు... చిన్నపిల్లవి చిన్నదివైతే ఏం తెలుస్తుంది.

ఆ బస్సు నంబరెంతై యుంటుందీ....

ఔనూ....కొంపదీసి తెలిసిన వాళ్ళెవరేనా చాటుగా చూశ్ళేదు కదా....ఐనా ఈ హైదరా బాదులో నిత్యం ఛస్తూ బతికే వాళ్ళకి ఈ సుం దర విలాసకొండ ఎక్కగలిగే తీరికా ఓపికా ఛస్తాయా....కిరసనాయిలుకీ, పంచదారకీ కృతజ్ఞతలు....

ఏవండీ....మీరు ముందు ఆ కొండ మీదికెళ్ళి దణ్ణం పెట్టుకొచ్చారా....ఆయన అనుమతి లేకుండా ఎవరి కలయికా సాధ్యం కాదా....

ఒకటి రెండైతేనే గానీ....రెండు ఒకటి కావ డానికి వీల్లేదు....అప్పుడుమూడు....బాబోయ్ సెన్సారు వాళ్ళు....ఆ వెనకెవరూ....ఫామిలీ ప్లానింగువాళ్ళు....

హృదయమా....కొద్ది నెమ్మదిగాస్పందించు నీకు యజమానిని నేను....

జూడాయిక్ సైకి....ఎంబాసిడర్ బూటుకి మనసు రెపరెపలాడ్డం మానేస్తే ప్రేమతత్వం అదే బోధపడ్తుంది కాబోలు....

చెరగని చిరునవ్వుకీ....వన్నెతగ్గని చిలిపి తనానికి ఐన కాలాతీతం సిగ్గు నేర్పదేం....

ఉ....ఉమావణ ఇంగ్లీషులోనూ....పరా మర్శ తెలుగులోనూ....

తనెందుకు బైటపడాలి....

ఆడది అబల—బేల....అన్నవి,తప్పుడు స్టేట్ మెంట్లు

అయ్యో....మౌనమే నీభాష ఓమూగ మనసా....సరే....పురుష ప్రయత్నంగా నవ్వి చూస్తే....

అదేమిటీ....పది నిమిషాల ఆలస్యానికే ఇంత గీర్వాణమా....

"తొలిప్రేమ సమావేశానిగ్గూడా లేటు.... నువ్వేం ప్రేమికుడివి....

మౌనానికి మౌనమే సమాధానం

"పది నిముషాల లేటుకి తట్టుకోలేని తెలుగు సీరియల్స్ మార్కు ప్రేమ....బాబోయ్.... మన వొంటికి పడదు....గప్‌చిప్...."

వజ్రం వజ్రేణ

బేరర్ పంట పండినా....

పది నిముషాల జాప్యాన్ని పది జన్మల మధ్య ఎడారిగా మార్చిన మనసుల్లోని పరీక్షాపత్రాలు స్టాప్లోంచి ప్రేమజ్యూస్‌ని సరఫరా కానివ్వ ట్లేదు.

o o o

"పదదేవీ...."

"అంతేనంటారా స్వామీ...."

"మల్టిప్లిసిటీ ఆఫ్ లవర్స్ అన్నారు....?"

"స్టాండర్డ్ ఉండొద్దూ....మరోజంట దొరక్క పోతుందా" మిస్ ఫైరైన మన్మథబాణం మళ్ళీ అన్వేషణలో పడింది. ✳